
# చెలి చూపులు

—మారగాని రాంబాబు

ట్రేడ్‌లో కూర్చున్నానన్న మాటే కానీ మనసంతా మా 'వీధిమలుపు' వద్దే తిరుగుతోంది.

నవ్వు వెన్నెల్లా...

చూపు చుక్కల్లా.. కలిగిన ఆ 'మలుపు సుందరే' మనసును కుదుపుతుంది. రక్తపు రంగులో–నరాల కుంచెలు అద్ది గుండె ఫలకంపై 'ఆర్తి' అనే చిత్రకారుడు చిత్రించిన చిత్తరువులా నా హృదయపు గోడలకు వ్రేలాడుతోంది. అందమైనది 'ఏది' చూసినా ఆ అమ్మాయే గుర్తుకొస్తుంది.




కమకవే ఆఫీస్ రూమ్ ముందున్న నందివర్ధనం చెట్టుపై నిలిపాను దృష్టి! నందివర్ధనం పూలు ఆ అమ్మాయి 'నవ్వు' లా విరబూసి వున్నాయి.

ఆ పువ్వుల్ని కోసుకునేందుకు ఓ పిల్లాడు విశ్వప్రయత్నం చేస్తున్నాడు. అవి అందడం లేదు. అయినా పట్టుదలగా కొమ్మలోంచి పువ్వుల్ని అందుకునే

స్థితిలో వుండగా అటు వస్తున్న ఫ్యూమ చూసి చివాట్లు పెట్టి బయటకు తరిమాడు.

ఆ దృశ్యాన్ని చూడగానే..

నా గుండెల్లో ఎవరో పొడిచినట్టు

మనసు వెలితిగా-శరీరం జ్వరపీడితంలా మారుతోంది. నా పరిస్థితి కూడా ఆ పిల్లడి స్థితిలా అవుతోందా?

బుర్రలో ప్రశ్నలు వేధిస్తుంటే.. కళ్ళల్లో నీళ్ళు కదిలి, నెలరోజులుగా నాకు-ఆ చూపుల సుందరికి మధ్య సాగుతున్న 'తతంగాన్ని' వెళ్ళి కుదిపాయి.

ఆమని వీధి..

పేరు తగినట్టుగా-పట్టణమైనా-ఆ వీధిలోని ప్రతియింటి ముంగిలి ముగ్గులతో..

ప్రతి ఇంటిగేటు మల్లెతీగలతో పచ్చపచ్చగా ఆకుల రెక్కలు విచ్చుకుని ఆహ్లాదంగా...

పుష్కలంగా పంటలు పండి పచ్చగా పవిత్రంగానున్న పల్లెటూరిలా వుంటుంది.

అలాంటి వీధిలో చివరగా శివాలయం పక్కన 'నిరీహానిలయం' మాత్రం శిథిలావస్థకు గురైన రాజభవనంలా బూజుపట్టి-

ముగ్గులేయని ముంగిలి

నీళ్ళకు నోచని ఆమని

ఆ ఇంటి తాపలపై కూర్చుని వుంటుందో తరుణి. ఆ వీధిలో చేరిన మొదటిరోజే వాళ్ళింటి ముందర నడుచుకుంటూ వెళుతున్న నన్ను 'అట్టే' చూస్తోంది.

కొత్త వ్యక్తిని కదా! అందుకే అలా చూస్తుందనుకున్నా.

మరుసటిరోజు అదే సమయంలో అదే భంగిమలో కూర్చుని చూపు మరల్చకుండా నావైపే వింతగా చూస్తుంది.

నన్ను చూసి ఎవరనుకుందో యేమో?

నన్నెందుకలా చూస్తుందో నా కర్థం కావడం లేదు.

సరిగ్గా-దగ్గరగా ఆమెని ఆ దినం పరిశీలించాను.

చాలా అందమైన అమ్మాయే కానీ 'ఎందుకో' కమిలిన మల్లియలా-కళ్ళు పెనక్కు పోయి -కళ్ళకింద నల్లటిచారలు ఏర్పడి, పెదాలు ఎండి, బుగ్గలు పెరుక్కుపోయి, తైలసంస్కారం లేని జుత్తు, చిందరవందరగా.. ఎన్నో రోజులు ఆహారంతీసుకోని దానిలా వుంది.

చక్కనమ్మ చిక్కినా అందమే కదా? అప్పటి ఆమె అందం మసక కమ్మిన చంద్రబింబంలా వుంది.

వారం గడిచింది-గమనించాను.

ఈ వారం రోజులలో. నేను ఎదురవగానే ఆమె ముఖంలో ఏదో వెలుగు ప్రసరించినట్టు కావడం, నేను దగ్గరవగానే తాపల మీదుంచి లేవడం, నేను కను మరుగైనంతవరకు చూడడం.. ఇలా ఆ చూపుల్లో మార్పు లేదు కానీ ఆమె రూపుమాత్రం మార్పు చెంది పున్నమినాటి చంద్రబింబమే అవుతోంది.

ఆమెలోని మార్పుకు కారణం 'నేనే' నని మా పక్కింటి పరిమళ ద్వారా తెలుసుకున్నాను. పరిమళ కూడా యించుమించు ఆ చూపుల సుందరి వయసే వుంటుంది.

బాగా కలుపుగోలు మనిషి-కాస్త వాగుడుకాయ కూడా!

మేమింట్లో చేరిన రోజే వచ్చి పరిచయం చేసుకుంది.

ఒకరోజు ఐటిఐకి వెళుతుంటే తన దగ్గరికి పిలిచి 'అన్నయ్యా! నీగురించి ఓ అమ్మాయి పదేపదే వాకబు చేస్తోంది' చెప్పింది పరిమళ.

'నా గురించా! నేనేమీ ప్రముఖమైన వాణ్ణి కాదే' అన్నాను.

'నిజం బ్రదర్. నేనేమీ అబద్ధం ఆడడం లేదు. ఆ అమ్మాయి నీకు కూడా తెలిసే వుంటుంది. మెదడుకు మేత వేయ్' అంది.

'ఆలోచించాను'

వెంటనే ఆ చూపుల సుందరి నా కళ్ళకు చిక్కగా 'నిరీహ కదా?' అన్నాను.

'పేరు కూడా పట్టేశావే! విషయం చాలా దూరం వచ్చినట్టుంది. క్యారీ యాన్ మై, బ్రదర్' అంది కన్నుగీటి వెళ్ళిపోతూ.

పరిమళ మాటలు నా హృదిపాదిలో ప్రేమబీజం వేస్తే-ఆ బీజం నిరీహ చూపుల తొలకరి జల్లుకు చివురులై వూసింది.

రోజూ ఐటిఐకి వస్తూ పోతూ ఆమెని చూడడం ఆ జ్ఞాపకాలతో గడపడం యిదే నా దినచర్య అయింది.

నిరీహ నిలుచునే టైముకి నేను రావడం..

నేనొచ్చే సమయానికి నిరీహ నిలుచుని వుండడం..ఎవరికోసం ఎవరున్నా యిరువురం ఒకటవడం కోసమేనని పించింది.

అయినా ఆ చూపులో మరేదో భావం అన్నట్టు నా మది తడపడుతుండడం వల్ల నిరీహతో మాట్లాడలేక- పరిమళతోనైనా నా ప్రేమ విషయం చెప్పలేక-ఎలాగైనా నా ప్రేమని ముందుగా నిరీహతోను ఆతర్వాత ఆమె ఇష్టపడితే అమ్మతోనూ చెప్పి ఎన్నోరోజులుగా ఆమె కలలు కంటున్న నా వివాహ సమస్యని తీర్చాలని అనుకున్నాను.

నిరీహ జ్ఞాపకాలతో..కాలం ప్రమిదలోని వత్తిలా కాలి దీపావళిని తీసుకు వచ్చాయి.

దీపావళి పండుగరోజు...

అమ్మా నేను-పరిమళ శివాలయంకు పోతుంటే తాపల మీద కూర్చున్న నిరీహ పరిమళని పిలిచి 'ఏదో' చెప్పి నావద్దకు పంపింది.

'అన్నయ్యా! ఈరోజు రాత్రికి శివాలయంలో దీపావళిపండుగ సందర్భంగా నిరీహ నాట్యం చేస్తోందట. నీవు తప్పకుండా వుండాలని చెప్పమంది' అంది పరిమళ.

ఆ వీధిలో నా కన్నా అందమైన అబ్బాయిలు చాలామందే వున్నారు-వాళ్ళందర్నీ కాదని నన్ను ప్రత్యేకంగా వుండమనందంటే-నా మీద ప్రేమ వున్నట్టే కదా?

### మోడల్ జంట

*నీమ్ సబ్బుకు మోడల్‌గా పనిచేసిన మెహర్ జెసియా, డోంట్ మారీ వీడియో ఆల్బంలో నటించిన అర్జున్ రాంపాల్ మార్చి 29 వతేదీన ఒకింటి వారయ్యారు. సూపర్ మోడలైన అర్జున్ రాంపాల్ కు మెహర్‌కు మోడలింగ్ రంగంలోనే పరిచయం కుదిరింది, ప్రేమా కలిగింది. ఇప్పుడు మెహర్ మోడలింగ్ మాని అర్జున్ సహచరిగా జీవితం గడపనుంది.*



ఒక సంతోషపు అల నన్ను కుదిపేసింది.

ఆ ఆనందంతోనే రాత్రి ఎప్పుడవుతుందా? నాట్యం ఎప్పుడు తిలకిద్దామా? అన్న ఉత్కంఠతతోనే రాత్రి ఎనిమిదింటికి స్వాగతం పలికాను.

శివాలయం-

దీపాలంకరణతో దేదీప్యంగా..ఎన్నడూ లేని విధంగా జనంతో సందడిగా వుంది.

కొన్ని కార్యక్రమాల అనంతరం ఓ మధ్యరకమైన శాల్తీ మైకు వద్దకొచ్చి 'యిపుడు మన ప్రొఫెసర్ వసుంధరాదేవి కుమార్తె నిరీహ గారు 'పరమశివుని సంధ్యాతాండవం' చేస్తారు తిలకించండి' అని చెప్పి వెళ్ళిపోయింది.

మైకులో నుండి శ్రావ్యంగా వస్తున్న 'తాండవమాడెను శశిధరుడు..' అనే కృతికి అనుగుణంగా కదులుతోంది లయగా..

నల్లని మేఘాలే ఆమె కురులై అల్లుకున్నట్టుగా..

తారలే ఆ కురులలో విరులై నొదిగినట్టు..

జాబిల్లే పాపిడి బిళ్ళలా వాలినట్టు

భానుడే సింధురమై చేరినట్టు

ఆకాశమే చీరెలా అమరినట్టు

మెరుపులే మెడలో హారమై కదులుతున్నట్టు

ఇంద్రధనస్సే వడ్డాణమై వొంగినట్టు

సంధ్యావర్ణాలే ఆమె పాదాలకి పారాణి అద్దినట్టు..

అందంగా వుంది.

పారాణి పాదాలు భూమిని తాకుతుంటే నా గుండెల్లో ఏదో అలజడి.

ఆమె పాదాలు కందిపోతాయేమోనన్న ఫీలింగ్.

పురివిప్పిన మయూరంలా కదులుతున్న 'నిరీహ' ని చూస్తూ

'ఆ అమ్మాయి ఎలా వుందమ్మా?' అని అమ్మని అడిగాను.

'ఆ పిల్ల ఈరోజు ఇక్కడ వుంది కనుకనే-ఆకాశం చీకటితో నిండిపోయి 'దీపావళి అమావాస్య' 'ఏర్పడినట్లుందిరా?' చెప్పింది అమ్మ.

'అంటే!' అర్థం కాక అడిగాను.

'గగనం వీడిన జాబిల్లి ఈరూపంగా ఇలకొరిగి యిక్కడ నాట్యం చేస్తోందా?' అన్నట్టుగా వుందిరా చెప్పింది.

నాకానందమేసింది అమ్మ మెచ్చుకోలుకు!

రెప్పవేయకుండా చూసిన ఆ నాట్యం చప్పట్ల వర్షంతో ముగిసింది.

ఇంటికెళ్ళి పడుకున్నాం.

అరగంట గడిచింది.

అమ్మ నిద్రలోకి జారుకుంది. నాకు మాత్రం నిద్రరావడం లేదు. తెరుచుకున్న కళ్ళపైనే కలలు అలల్లా కదులుతున్నాయి.

కనురెప్పలపై నిరీహ రూపం రెపరెపలాడుతోంది.

యిక ప్రేమ విషయం ఆలస్యం చేయకుండా నిరీహకు తెలపాలనే నిశ్చయంతో-లివింగ్ రూంలోకి రీడింగ్ ల్యాంప్ వెలుగులో లెటర్‌ప్యాడ్‌పై అక్షరాలు అమర్చేందుకు సిద్ధమయ్యా..

'నిరీహా..

బాపు బొమ్మలాంటి నీ రూపం. చూశాను

బాపూజీ లాంటి నీ మనసుని విన్నాను

, నైరాశ్యంతో నిండిన నీ తొలి చూపుతో నన్ను సందిగ్ధావస్థకు గురిచేసి-మిస్సైల్ మలిచూపుతో నా మదిని దోచుకున్న నీకు ముందుగా నా గురించి ఇంత తెలియజేయాలనుకుంటున్నాను. అందుకే ఈ ఉత్తరం..

ప్రేమించేందుకు మనసు చాలు-ఆ ప్రేమని నిలువుకునేందుకు, ఆ ప్రేమను అందంగా ఆనందంగా జీవితాంతం కొనసాగాలంటే జీవనోపాధి కావాలి. అందుకే యే పోకిరీ వేషం వేయకుండా.. నా కాళ్లపై నేను నిలబడే వరకు యే అమ్మాయి వంక కన్నెత్తైనా చూడలేదు. యిపుడు గవర్నమెంట్ ఐటిఐలో 'ఇన్‌స్ట్రక్టర్'గా ఉద్యోగం చేస్తూ నాకు ఓ తోడు కావాలని కాలం గడుపుతున్న సమయంలో.. నీ నూదంటు చూపుల చలువతో తొలిసారిగా ప్రేమలేఖకు అంకురార్పణ చేస్తున్నా..

నిరీహ.. రోజూ గుడికి వెళ్ళిన కొద్దిసేపటికి నా వెనుక నీవు వస్తుంటే..నా అడుగులో అడుగేసి ఏడడుగులు నడిచినట్టు నా కాలి పట్టీలు, చేతుల్లో చేతులు వేసి బాసలు చేసినట్టు-నీ చేతి మట్టిగాజులు, కలకాలం కలిసి వుండాలని కోరుతున్నట్టు-కనురెప్పల మాటున నీ నీలికళ్ళు, మన జీవితం పొరభాల్ని వెదజల్లాలని నీ కురులతో వొదిగిన జాజులు, నా ప్రేమకు వునాదిగా మ్రోగుతున్న గుడిగంటలు నాగుండెల్లో ఆలపిస్తూ.. నీపై మరింత ఆరాధనని పెంచుతున్నాయి.

ఆమని సాక్షిగా చెబుతున్న నిరీహ నిన్ను ప్రేమించాను. పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. నీ నిర్ణయం తెలిపితే త్వరలో మా అమ్మని పంపి అన్ని నిర్ణయాలు మాట్లాడిస్తాను.

నీ నిర్ణయం ఎలాంటిదైనా ఆనందంగా స్వీకరిస్తాను. ఎప్పటిలాగే ఆరాధిస్తాను. ఎవరో అన్నట్టు 'కత్తితో పొడవకుండా, రక్తాన్ని తీయకుండా కన్నీటిని రుచిచూపించొచ్చని' అయితే అలా నీవు చూపవని..యిందులో సహకరిస్తావని ఆశిస్తూ.

నీ..

హృదయ్.

ఉత్తరం ముగించి నడుం వాల్చాను. బావిలోంచి యిత్తడి బిందెలానిండుగా వున్నాడు సూర్యుడు తూర్పున.

రాత్రి రాసిన ఉత్తరం జేబులో వుంచుకుని నిరీహకు ఇవ్వడానికి పోతుంటే 'అన్నయ్యా' అంటూపిలిచింది పరిమళ. వెనక్కు చూడకుండా తర్వాత కలుస్తాను పరిమళా అర్జెంట్ పని వుంది' అని నడక వేగం పెంచాను.

'కొద్దిసేపు యిలారా ముఖ్యమైన విషయం చెప్పాలి. తర్వాత బాధపడాల్సి వస్తుంది' చిన్నసైజు మైకులా పరిమళ అరుస్తున్నా వినకుండా 'నీ సోది రోజూ వినేదేగా' అనుకుంటూ వీధి మలుపు తిరిగాను.

చందనపు చీరలో కుందనపు బొమ్మలా గెడ్డాన్ని మోకాలిపై ఆన్చి కాలి పట్టీని సవరించుకుంటూ కూర్చుని వుంది నిరీహ.

తలస్నానం చేసిన ఆమె కురులు పిల్లగాలికి అలల్లా కదులుతుంటే-పొడిపొడిగా నుదుటున కుంకుమ అందంగా మెరుస్తోంది.

నన్ను చూడగానే ఉలికిపాటుగా కదిలి-నావైపు ఆర్తిగా చూసింది.

జేబునుంచి ఉత్తరం తీశాను-

నరాలలో రక్తప్రసరణతో పాటు గుండె వేగం పెరుగుతుండగా వణుకుతున్న చేతులలో కలువ కాడల వున్నా ఆమే చేతిలో ఉత్తరముంచి బటకి వెళ్ళిపోయాను.

... ఇలా నెలరోజులుగా సశేషంగా సాగిన చూపుల సీరియల్ యొక్క వేషం తెలిపే ఆఖరి అంకం ఆదినం.

నన్నే గమనిస్తున్నారేమో స్టూడెంట్స్ 'ఎందుకుసార్ అలా ఉన్నారు?' అడిగారు.

'ఏమీ లేదు' తడబడ్డాను.

క్షణాలు నిమిషాలు గడిచిపోతున్నాయి. టెన్షన్‌ని భరించలేక జిఐ గార్ని పర్మిషన్ అడిగి అరగంట ముందు యింటికి బయలుదేరాను.

నిరీహ ఇల్లు తలుపులేసి నిర్వేదంగా వుంది.

'ఎక్కడికెళ్ళిందబ్బా' అనుకుంటూ ఇంటికెళ్ళిపోయా.

అక్కడే ఒకటేఆలోచనలు!

నిరీహ ఏ నిర్ణయం తీసుకుని వుందో? యిష్టమని చెబుతుందో? యిష్టం లేదని చెబుతుందో? ఆలోచనల్ల పురుగు మెదడును తొలిచేస్తుండగా .. పరిమళ వచ్చింది చేతిలో ఏదో కవర్‌తో.

తన ముఖాన్ని నా ముఖంలోకి చేర్చి 'నిరీహ ఈ ఉత్తరం నీకివ్వమని ఉదయం ఇచ్చింది. నీవేమో! అర్జంట్ అని వెళ్ళిపోయావు. నేనేమో మా మామయ్యగారింటికెళ్ళి ఇప్పుడే వస్తుండగా నీవు కన్పించావు. ఇలా వచ్చాను. యివ్వడైనా తీరికుందా మహానుభావా చదువుకోడానికి' అంటూ కవర్ ఇచ్చి వెళ్ళిపోయింది.

'అంటే నా కన్నా ముందుగానే తనూ లెటర్ రాసిందన్నమాట' ఆనందంతో డాబా పైకెక్కి కవర్‌ని విప్పాను.

హృదయ్‌గారూ..

మిమ్మల్ని చూసిన మొదటి క్షణం నుంచి మీతో మాట్లాడాలని నా మనస్సు మారాం చేసినా మీరేమైనా అనుకుంటారేమోనని యింతకాలం మీతో మాట్లాడలేకపోయాను. ఆడదాన్ని కదా చొరవ తీసుకోలేక పోయాను. యిలానే ఆలస్యం చేస్తే నా చూపుల్ని మీరు మరో రకంగా భావించుకుంటారని యిది రాస్తున్నాను.

హృదయ్‌గారు మీరాక మూలంగా మా లోగిలిలో ముగ్గులు, మా గార్డెన్‌లో పువ్వులు పునర్జన్మ నెత్తాయి.. ఎందుకో తెలుసా.. మీరు అచ్చు మా అన్నయ్యలా వున్నారు కనుక మా అన్నయ్య చనిపోయిన క్షోభతో శివునిపై నిందలు మోపి గజ్జె కట్టనని కూడా ప్రమాణం చేశాను. మా బాధని అర్థం చేసుకున్న ఆ పరమాత్ముడు నీ రూపంగా మా అన్నయ్యని తిరిగి మా వద్దకు పంపినట్టుగా వుంది. హృదయ్ గారు మిమ్మల్ని అన్నయ్యా అని పిలుచుకోవచ్చా... నాన్నలేని నాకు నాన్నలా.. ఓ ఫ్రెండ్‌లా వున్న మా అన్నయ్య సహచర్యాన్ని నీనుండి పొందాలని వుంది.. ఆ ప్రేమని పంచిస్తావుగా..

..అన్నయ్యా మీ రాకమూలంగా క్షోభ మునిగిన నా మనసులో శోభతో వెల్లి విరిసేలా చేసిన మీకు రాత్రి చేసిన నాట్యాన్ని అంకితం చేస్తున్నాను. అన్నయ్యా మా అన్నయ్య పోయిన బాధతో అదోరకంగా తయారైన మా అమ్మను కూడా నీ అడుగుల సవ్వడితో తిరిగి మామూలు మనిషిని చేయవా?

ఒకవేళ ఇప్పటికే నా చూపుల్ని మీరు మరోరకంగా అర్థం చేసుకుని వుంటే...

నన్ను మీరు చెల్లెలిగా చూసుకోలేని పక్షంలో వుంటే-మా అన్నయ్య వద్దకే నా ప్రయాణం..

ఇట్లు

నిరీహ

ఉత్తరం పూర్తిగా చదివాను. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. తన అన్నయ్యమీది ప్రేమతో ఆర్తిగా చూస్తున్న ఆ అమాయకురాల్ని ప్రియురాలిగా ఊహించుకున్నందుకు నాలో నేనే సిగ్గుపడ్డాను.

భగవంతుడా.. విధి ఎంత చిత్రమై



పగవాళ్ళు

మగవాళ్లే పగవాళ్ళు అంటోంది ఊర్మిళ. మగవాళ్లు చాలామంది ఎంతటి నెధవలో మనకి తెలుసు అయినావాళ్ళెంత దయార్ద్ర హృదయులో, మృదు స్వభావులో చాటి చెప్పడానికి తెగ ప్లీజింగ్‌గా మాట్లాడతారు. నేనెవరినీ లెక్క జేయను. అంటూ ఈమధ్య పాత్రికేయుల సమావేశంలో ఊర్మిళ తెగ పేలింది. ఇదెక్కడి ఊరుమేళం'రా బాబూ ఎరక్కపోయి వచ్చి ఇరుక్కుపోయాం అంటూ గొణుక్కుంటున్నారు సినీ రాతగాళ్ళు. సక్సెస్ ఫుల్‌గా కెరీర్ సాగిస్తున్న ఆడవాళ్లని ఎలాహేండిల్ చేయాలో మగవాళ్లకి బొత్తిగా తెలియదని మరో ఝలక్ ఇచ్చేసరికి వారికి ఏం చేయాలో తోచలేదు.

నది.. ఈ విషయం ముందే తెలిసి వుంటే నా జీవితం మరోలా వుండేది— ఆత్మీయత పంచే చెల్లెలు వుండేది. ఉదయమే నిరీహకు ప్రేమలేఖ ఇచ్చి ఎంత పొరపాటు చేశాను. ఆ ప్రేమ లేఖ చదివిన నిరీహకు యిలాంటి పరిస్థితి ఎదురవుతుందని అనుకుని వుండదు.

ఈ విషయాన్ని జీర్ణించుకోలేక ఈ పాటికే ఏమైనా.. చేసుకుని వుంటుందా? 'నో..నో.. అలా జరగడానికి వీలులేదు' అనుకుంటూ బయటికి పరుగెత్తాను.

అప్పటికే

నిరీహ నిలయం జనంతో నిండి పోయి వుంది.

వసుంధరా దేవి శోకం హృదయవిదారకంగా వినిపిస్తోంది.

'రాత్రి బాగున్నది ఏమైందో.. ఏమో?'

'హాస్పిటల్‌నుంచి ఎవ్వరు తెచ్చారు?'

'బంగారం లాంటి పిల్ల ఎలా చని పోయిందే?' తలా ఒకరకంగా అనుకుంటున్న మాటలు నా గుండె పగిలిన శబ్దంలో కలిసి పోయాయి.

నిస్తేజంగా.. నిర్జీవంగా పడివున్న నిరీహని చూడగానే దుఃఖం తన్నుకు వచ్చింది. కాళ్ళు చేతులు ఆడడం లేదు. ఒక్కసారిగా...

'ఈ లోకంలో నాకు అన్నయ్యలు లేరు... అందుకే ఆయన వద్దకే నా ప్రయాణం' మాటలు పదే పదే నా చెవుల్లో మారుమ్రోగుతున్నాయి.

ఎంత పొరపాటు జరిగింది. ఉదయం పరిమళ పిలిచిన వెంటనే వెనక్కు వెళ్ళి వుంటే యిలా.. జరిగేది కాదు.

నిర్లక్ష్యంతో చేసిన పొరపాటుకే ఓ జీవితం బలయ్యేది కాదు. ఈ చావుకి నేను..

నేను రాసిన ప్రేమలేఖ కారణం...

నా కారణంగా ఓ అమ్మాయి బలి కావడం—నా మీద నాకే అసహ్యం వేసింది.

నా గుండెలో ఎవరో గునపం దించి!

కన్నీళ్ళనెవరో తోడుతున్నట్టుగా చూపులకు అడ్డం పడుతుండగా నిరీహ తలని నా ఒడిలో పెట్టుకుని

'చెల్లెలి చూపుల్ని' 'చెలి చూపులు'గా భావించుకున్న ఈ దౌర్భాగ్యుడ్ని క్షమించమ్మా' అంటున్న నా మనసు మూగబోయింది.

●




## అవసరం

పువ్వుల లోపల నిద్రిస్తున్న వాడికి
ఇంద్రధనుస్సుల అవసరమే రాదు

ఆకుల పచ్చదనాన్ని నింపుకున్నందుకు
చిగురింతల తక్షణతే అవసరం కాదు

మేఘ హృదయంలో చెమ్మగిల్లే వాడికి
మళ్ళీ మెరుపులా మెరిసే అవసరమే లేదు.

స్వచ్ఛమైన నదిలా ప్రవహించేవాడికి
రాళ్ల అడ్డంకుల్ని నీటిలా దాటడం తెలుసు.

నెత్తుటి స్వర్గమై ఉప్పొంగేవాడికి
బతుకుతడి పరిచయం అనవసరం.

★★

మట్టిని దేహంగా ధరించినవాడు
తూటాలై పుష్పించడం అవసరం.
ప్రేమనే నిర్వచించిన వాడికి
తిరిగి
మళ్ళీ గాయాల చరిత్ర
అధ్యయనం అవసరం.

– యాకూబ్



### సంబంధం లేదు

అభిషేక్ బచ్చన్ తో కాస్తంత స్నేహంగానే వుంటుందని సొనాలి మీద తెగ వార్తలు వస్తున్నాయి. నాకూ అభిషేక్‌కూ ఏదో వుందని ఏవో రాతలు రాసే వారికి అసలు బుద్ధిలేదు. లేకపోతే ఏదో స్నేహంగా వుండే అభిషేక్ మీద నామీద ఇలాంటి పిచ్చిరాతలు రాయడమేంటి. అతనికి నాకూ ఎలాంటి సంబంధం లేదని విరుచుకు పడింది.


## రూ. 2,50,000/-ల విలువగల బహుమతులు గెలుపొందండి

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

**ప్రత్యేక బహుమతి:**
హీరోహండా మోటార్ సైకిల్ (లేదా) చేతక్ స్కూటర్ (లేదా) కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

**కన్సోలేషన్ బహుమతులు:**
మ్యూచువల్ బెనిఫిట్ పథకము ప్రకారం కెమేరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్ట్‌వాచ్.

పై సూచించిన నమూనాలో వలె కాంపిటీషన్ పోస్ట్‌కార్డ్ / ఎన్వెలప్/ ఇన్‌లాండ్‌పై 9 ఖాళీ గడులను గీయండి. 7 నుంచి 15 వరకు గల అంకెలను ఉపయోగిస్తూ నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా ఎటుకూడినా మొత్తం 33 రావాలి.
ఒక అంకెను ఒక్కసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను 10 రోజులలోగా ఆర్డినరీ మెయిల్ ద్వారా పంపండి. ముందుగా చేరిన 10 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్ చైన్ బహూకరించబడును.

**SANDEEP TRADERS (AJSVP)**
POST BOX No: 14, NEW DELHI-110 008